04-07-2025
శుక్రవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 274 | పేజీలు : 8 | వెల : 5
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

## ప్రజాస్వామ్యానికి భారత్ తల్లి



**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 3 :**

దేశీ పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం ఘనా పార్లమెంటులో ప్రసంగించారు. తన ప్రసంగంలో ప్రజాస్వామ్యం ప్రాముఖ్యతను ప్రస్తావించారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారతదేశాన్ని "ప్రజాస్వామ్యానికి తల్లి"గా అభివర్ణించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భావ వ్యక్తీకరణ, చర్చల ప్రాముఖ్యతను వివరించారు. ప్రధాని మోదీ ఘనా పార్లమెంటును ఉద్దేశించి ఇంగ్లీషులో ప్రసంగించారు. భారతదేశంలో 2,500 కి పైగా రాజకీయ పార్టీలు ఉన్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నప్పుడు ఘనా పార్లమెంట్‌లో అందరూ ఆశ్చర్యంతో చిరునవ్వులు చిందించారు.ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. నేను మళ్ళీ చెబుతున్నాను ఇండియాలో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయి అని అన్నారు. నిజమైన ప్రజాస్వామ్యం చర్చను ప్రోత్సహిస్తుంది. ఇది ప్రజలను ఏకం చేస్తుంది, గౌరవానికి మద్దతు ఇస్తుంది, మానవ హక్కులను ప్రోత్సహిస్తుంది అని మోదీ అన్నారు."హమారే లియే లోక్తంత్ర వ్యవస్థ నహీ, సంస్కార్ హై" అని ప్రధాని మోదీ హిందీలో అన్నారు. ఆ తర్వాత "మాకు ప్రజాస్వామ్యం అనేది ఒక వ్యవస్థ మాత్రమే కాదు, అది మా సంస్కారం" అనే వాక్యాన్ని ఆంగ్లంలో మళ్లీ చెప్పారు. భారతదేశ ప్రజాస్వామ్య

...మిగతాది 2 లో



## తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలి

**తెలంగాణలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడానికి ఆయా పరిశ్రమలకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా లాభదాయకంగా ఉండేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి అన్నారు. మహేశ్వరం జనరల్ పార్క్‌లో మలబార్ గ్రూపు స్థాపించిన జెమ్స్ అండ్ జ్యువెల్లరీ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పారిశ్రామిక రంగం అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తామని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు.**

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడం, రంగాల వారిగా పరిశ్రమలు రాణించడానికి సహకరించడంలో ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి తెలంగాణలో గత ప్రభుత్వాల నుంచే సానుకూల విధానాలు అమలులో ఉన్నాయని, వాటిని మరింత మెరుగైన విధానంలో తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. "తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్‌ను ఒక వ్యాపార నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. మహేశ్వరం ప్రాంతంలో నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచానికి అందించబోతున్నాం. 30 వేల ఎకరాల్లో ప్రపంచంలోనే అధునాతన నగరాన్ని నిర్మించబోతున్నాం. ప్రపంచ దేశాలతో పోటీ పడే నైపుణ్యం ఇక్కడి యువతలో ఉంది. హైదరాబాద్ ప్రపంచంతో పోటీ పడగలదు. అందుకే ముంబయ్, బెంగుళూరు చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచ అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడాలని లక్ష్యంగా నిర్దేశించాం. రాబోవు వందేళ్ల వరకు రాష్ట్రానికి ఏమవసరమో భవిష్యత్ ప్రణాళికలతో రూపొందిస్తున్న TelanganaRising2047 విజన్ డాక్యుమెంట్‌ను వచ్చే డిసెంబర్ 9 న ఆవిష్కరిస్తాం. అధునాతన భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలపై సింగపూర్, ఇతర దేశాల కన్సల్టెంట్లు నిరంతరం పని చేస్తున్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో తెలంగాణ దేశంలోనే లెజెండ్‌గా నిలిచింది. దేశంలో 35 శాతం బల్క్ డ్రగ్ హైదరాబాద్ నుంచే ఉత్పత్తి అవుతోంది. ఇలాంటి ప్రాంతం నుంచి మలబార్ బంగారం యూనిట్ ప్రారంభించడంతో ఇక బంగారంలోనూ తెలంగాణ ప్రసిద్ధి చెందుతుంది. బంగారం వ్యాపారం మంచి పేరున్న మలబార్ గోల్డ్ తన యూనిట్‌ను తెలంగాణలో ప్రారంభించడం సంతోషకర పరిణామం. సరైన ప్రాంతంలో, సరైన రాష్ట్రంలో మలబార్ గోల్డ్ తన యూనిట్‌ను ప్రారంభించింది.." అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ యూనిట్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహమ్మద్, వైస్ చైర్మన్ అబ్దుల్ సలాంతో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కు ఖర్గే




**జయభేరి, హైదరాబాద్, జూలై 3:**

గాంధీ భవన్లో శుక్రవారం ఖర్గే బిజీ బిజీగా గడపనున్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా మల్లికార్జున్ ఖర్గే ఉదయం గాంధీ భవన్‌లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో రాజకీయ వ్యవహారాల కమిటీ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ నేతృత్వం వహిస్తున్నారు. ఇందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ నుంచి ఏఐసీసీలో ప్రాతినిధ్యంవహిస్తున్న కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, రేణుకా చౌదరి, జానారెడ్డి వంటి కొందరు సీనియర్ నేతలు పాల్గొంటారు. ఈ సమావేశంలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై పూర్తి స్థాయిలో సమగ్ర విశ్లేషణ చేయనున్నారు. ప్రభుత్వ పాలనాతీరును, ప్రజా స్పందనను సమీక్షించనున్నారు. పార్టీలో అంతర్గత సమస్యల పరిష్కారంపైన ఈ సమావేశంలో చర్చించనున్నారు. పార్టీకి ఎదురయ్యే సవాళ్లు, వాటిని ఎదుర్కొనే వ్యూహాలపై చర్చ జరగనుంది. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలపై ఖర్గే ఈ సమావేశంలో దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.తెలంగాణ కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ

...మిగతాది 2 లో

## నక్సల్స్ రహిత భారతం సాధ్యమేనా



## బీఆర్ఎస్ మద్దతుతోనే రైల్ రోకో

**జయభేరి, హైదరాబాద్, జూలై 3:**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి కీలకవ్యాఖ్యలు చేశారు. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని... తన కార్యక్రమాలకు బీఆర్ఎస్ సపోర్టు ఉంటుందని కామెంట్ చేశారు. రైల్‌రోకో పోస్టర్ రిలీజ్ సందర్భంగా

...మిగతాది 2 లో



## సింగయ్య భార్యను బెదిరిస్తారా..

**జయభేరి, కుప్పం, జూలై 3:**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగయ్య భార్యను బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని నిలదీశారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని మండిపడ్డారు. కారు కిందపడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఫైర్ అయ్యారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. కుప్పంలో రెండోరోజు సీఎం చంద్రబాబు పర్యటించారు. కుప్పం ప్రభుత్వ ఆస్పత్రిలో ఇవాళ(గురువారం) ఏపీలోనే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ని ప్రారంభించారు. అనంతరం

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## ప్రజాస్వామ్యానికి భారత్ తల్లి

వ్యవస్థకు బలం చేకూర్చే విధంగా భారతదేశ విస్తారమైన వైవిధ్యాన్ని ప్రస్తావించారు. "వివిధ రాష్ట్రాలను పాలిస్తున్న 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ విశాల హృదయాలతో స్వాగతించడానికి ఇదే కారణం" అని ప్రధాని అన్నారు."ఇదే స్ఫూర్తి.. భారతీయులు ఎక్కడికి వెళ్ళినా సులభంగా కలిసిపోవడానికి సహాయపడుతుంది" అని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత.. ఘనా పార్లమెంట్ స్పీకర్ అల్బన్ కింగ్‌స్ఫోర్డ్ సుమనా బాగ్బిన్ కూడా "2,500 రాజకీయ పార్టీల" సంఖ్యను రిపీట్ చేయడంతో సభలో నవ్వులు పూసాయి.


## హైదరాబాద్ కు ఖర్గే

సమావేశం తర్వాత ఖర్గే గాంధీ భవన్‌లోనే పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో సీఎం, పీసీసీ చీఫ్, సీనియర్ మంత్రులు సహా టీపీసీసీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారు. ఈ సమావేశంలో వారి నుంచి అభిప్రాయాలు, ఆలోచనలు, సూచనలు స్వీకరిస్తారు. పార్టీని బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నేతలను సంసిద్ధం చేయడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం. పార్టీలో ఐక్యతను, క్రమశిక్షణను పెంపొందించేలా అఖిల భారత అధ్యక్షుడు ఖర్గే పలు సూచనలు చేసే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌ను పటిష్టం చేసే కార్యక్రమాల్లో భాగంగా, తొలిసారిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే క్షేత్ర స్థాయి నాయకత్వాన్ని నేరుగా కలిసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ నాయకత్వం ఇలాంటి సభ నిర్వహించలేదని చెబుతున్నారు. జిల్లా, బ్లాక్, గ్రామ అధ్యక్షులను ఈ సమావేశం ద్వారా ఖర్గే నేరుగా కలవనున్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలను సమీక్షించడం, సంస్థాగత లోపాలను సరిదిద్దేలా మార్గనిర్దేశం చేయడం, గ్రామ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసే వ్యూహాలను ఇక్కడ చర్చించనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్దేశాలను, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా పార్టీ అధ్యక్షుడు సూచనలు ఇవ్వనున్నారు. ఎల్బీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొననున్న ఖర్గే పార్టీ సంస్థాగత వ్యవహారాలపై గాంధీ భవన్‌లో, పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్టం చేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనంలో పాల్గొననున్న ఖర్గే, ఈ పర్యటనలో ప్రజలతోనూ ముచ్చటించనున్నారు. ఇందుకోసం తెలంగాణ కాంగ్రెస్ ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం నుంచి బహిరంగ సభను ఏర్పాటు చేసింది. ఇందు కోసం తెలంగాణ జిల్లాల నుంచి జన సమీకరణ చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాల అమలు, వాటి ఫలితాలను ప్రజలకు వివరించనున్నారు. ఆరు గ్యారంటీ పథకాల అమలు తీరును, ప్రభుత్వ పాలన విజయాలను చెప్పే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ సభ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు, యువత, కార్మికులు, రైతులను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. దీంతో పాటు బీఆర్ఎస్, బీజేపీ పార్టీల విమర్శలను పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తిప్పికొట్టే అవకాశం ఉంది.

## బీఆర్ఎస్ మద్దతుతోనే రైల్ రోకో

మీడియా అడిగిన ప్రశ్నలకు ఇలా స్పందించారు. కొత్తగా ఎన్నికైన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడికి లేఖ కూడా రాశారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 17న జాగృతి ఆధ్వర్యంలో రైల్‌రోకోకు కవిత పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన పోస్టర్ రిలీజ్ చేశారామె. చేపట్టబోయే రైల్ రోకోను విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. బీసీ బిల్లు సాధించేందుకు జులై 17 తారీఖున రైల్ రోకోలో అన్ని పార్టీలు పాల్గొనాలని కె. కవి పిలుపునిచ్చారు. ఇప్పటికే అన్ని పార్టీల మద్దతు కూడ గట్టామన్నారు. జూలై 17న తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్ళే ప్రతి రైలును ఆపి నిరసన కార్యక్రమం విజయవంతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించుకునేందుకు బిజెపిపై ఒత్తిడి తెస్తామన్నారు. రైల్ రోకో కార్యక్రమానికి బిఆర్ఎస్ మద్దతు ఉంటుందా అని అడిగిన ప్రశ్నకు కవిత సమాధానం ఇచ్చారు. తాను బిఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. రైల్ రోకోకు కచ్చితంగా బీఆర్ఎస్ సపోర్ట్ ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లో లబ్ధి పొందాలనే ఢిల్లీ నుంచి AICC అధ్యక్షుడు మల్లి ఖార్జున్ ఖర్గే సహా ఇతర కీలక నేతలు వస్తున్నారని కవిత ఆరోపించారు. బిసిలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. మల్లి ఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎప్పుడూ మాట్లాడింది లేదని ఆరోపించారు. బిసిలకు 42 రిజర్వేషన్ అమలు అయ్యేలా బిజెపిపై మల్లిఖార్జున్ ఖర్గే ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. కులగణన వివరాలు బయట పెట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు కవిత. ఇంకా పాత లెక్కలే చెప్తున్నారని, గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలని అన్నారు. లేకుంటే ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. బీసీ బిల్లుపై బిజెపి కొత్త అధ్యక్షుడు చొరవ తీసుకోవాలని సూచించారు కవిత. ఈమేరకు రామచందర్ రావుకు లెటర్ రాశామని తెలిపారు. ఆ వివరాలను కూడా ఆమె పంచుకున్నారు. ఆయన చొరవ తీసుకొని బిజెపి అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు.

## దలైలామా వారసుడి ఎంపికలో చైనా జోక్యం చేసుకోవడాన్ని తప్పుపట్టిన భారత ప్రభుత్వం



**జయభేరి, న్యూ ఢిల్లీ, జూలై 3 :**
టిబెటన్ బౌద్ధమత గురువు దలైలామా వారసుడి ఎంపికలో చైనా జోక్యం చేసుకోవడాన్ని భారత ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. మేము ఆమోదించిన వ్యక్తే ఆయన తదుపరి వారసుడిగా ఉంటాడని బీజింగ్ వాదిస్తుండటంపై గురువారం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఘాటుగా స్పందించారు. చైనా జోక్యాన్ని ఖండిస్తూ టిబెటన్ ఆధ్యాత్మిక సంప్రదాయాలు వారి అంతర్గత విషయమని పేర్కొన్నారు. తన వారసుడు ఎవరని నిర్ణయించుకునే హక్కు కేవలం దలైలామాకు మాత్రమే ఉంటుందని.. మరెవరికీ లేదని ఓ అధికారిక ప్రకటనలో స్పష్టం చేశారు. 15వ దలైలామాను బీజింగ్ ఎంపిక చేస్తుందని చైనా ప్రకటించడంపై భారతదేశం గురువారం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. టిబెటన్ ఆధ్యాత్మిక నాయకుడికి మాత్రమే తన వారసుడిని నిర్ణయించే అధికారం ఉంటుందని పేర్కొంది. 'దలైలామా స్థానం కేవలం టిబెటన్లకు మాత్రమే కాక ప్రపంచవ్యాప్తంగా ఆయన అనుసరిస్తున్న లక్షలాది మందికి అతిముఖ్యమైన విషయం. తన వారసుడిని ఎంచుకునే నిర్ణయం దలైలామాదే' అని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.

# నక్సల్స్ రహిత భారతం సాధ్యమేనా

**రానున్న 2026 మార్చి ఆఖరినాటికి దేశంలో మావోయిస్టుల ఉనికి అనేది లేకుండా చేయటమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించినట్లు కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా తెగేసి మరీ చెప్పటం పరిశీలిస్తే ఆ నిర్ణయం తిరుగులేనట్లు తేలిపోయిందని చెప్పక తప్పదు. ఈ మేరకు వర్షా కాలంలోనూ నక్సల్ అణచివేత కూంబింగ్ చర్యలు కొనసాగుతాయ ని ఇటీవల ఛత్తీస్‌గడ్‌లో పర్యటించిన మంత్రి అమిత్ షా పేర్కొన్నారు కూడా కేంద్ర ప్రభుత్వం నక్సల్స్ ఉనికిని పూర్తి గా నిర్మూలించి వచ్చే 2026 మార్చి నాటి కి భారత్‌దేశాన్ని నక్సల్ రహిత భారత్‌గా తీర్చిదిద్దేందుకు ఆపరేషన్ కగార్‌ని ఆఖరి పోరాటంగా రంగంలోకి దించింది. అన్ని విధాల ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డ్రోన్లు, హెలికాప్టర్లు భారీగా సరఫరా చేసి భారీ సంఖ్యలో వివిధ రక్షణ బలగాలకు చెందిన ఆరితేరిన బృందాలను కేటాయించారు.**



మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలైన తెలంగాణ, ఛత్తీస్‌గడ్, జార్ఖండ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లోని అరణ్య ప్రాంతాల్లోని గుట్టలపైన దాడులు, సర్చ్ ఆపరేషన్‌లు ముమ్మరం చేయటంతో మావోయిస్టులు గుక్క తిప్పుకోలేక పోతున్నట్లు సమాచారం. ఇప్పటికే కొందరు లొంగి పోతామని వస్తున్న వార్తలు కూడా విదితమే.ఈ ఏరివేతలో భాగంగా ఈనెల 26న ఉదయం ఛత్తీస్‌గఢ్‌లో నారాయణ్‌పూర్ జిల్లాలో భ ద్రతా సిబ్బందితో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మావోయిస్టు ల మాడ్ డివిజన్‌కు చెందిన పెద్ద క్యాడర్ ఉనికి గురించి పోలీసులకు సమాచారం అందడంతో అభుజ్మాద్ ప్రాంతంలో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు బస్తర్ రేంజి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి.సుందర్‌రాజ్ వెల్లడించటం పరిశీలిస్తే నక్సల్ అణచివేతపై కేంద్ర ప్రభుత్వ కఠిన వైఖరి అర్థమవుతున్నది.మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో వారిని ఏరి వేసేందుకు జనవరి 2024 నుంచి కేంద్ర హోం మంత్రిత్వశాఖ ప్రారంభించిన ఆపరేషన్ కగార్ (ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్)తో ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోను, ఏఓబీలతోపాటు ఇతర ప్రాంతాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో భద్రతా దళాలు 400 మందికి పైగా మావోయిస్టులను కాల్చి చంపాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర సీఆర్‌పీఎఫ్, సైన్యం, కోబ్రా బెటాలియన్‌తో సహా పలు భద్రతా దళాలు పాల్గొన్నారు. ఇందులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి వారి రహస్య ప్రదేశాలు, ఆయుధాలు, ఇతర ఆయుధాల సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. గత మే 21న జరిగిన ఎన్‌కౌంటర్‌లో నారాయణపూర్ జిల్లాలో సీపీఐ(మావోయిస్ట్) ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు మరణించిన వారిలో వున్నారు. నక్సలైట్ అనే పదం పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్బరి గ్రామం పే రు నుంచి ఉద్భవించింది. 1967లో ఆ గ్రామంలో రైతుల తిరుగుబాటు జరిగిం ది. ఈ ఉద్యమాన్నే 'నక్సలిజం' అన్నారు. అదే సంవత్సరం 1967లో, చారుమజుందార్, కాను సన్యాల్, జంగల్ సంతల్ నేతృ త్వంలోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) వర్గం సిలిగురి గ్రూప్ అనే పేరుతో, చైనా కమ్యూనిస్ట్ విప్లవం మాదిరిగానే భారతదేశంలోనూ దీర్ఘకాలిక ప్ర జాయుద్ధాన్ని కొనసాగించాలని ఆ మేరకు మజుందార్ చారిత్రక 8 పత్రాలను రాసుకున్నారు. ఇదే నక్సలైట్ ఉద్యమానికి పునా దిగా మారింది.నవంబర్ 1967లో, సుశితల్ రే చౌదరి నేతృత్వంలోని ఒక బృం దం ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ కమ్యూనిస్ట్ రివల్యూషనరీస్‌ను నిర్వహించింది. మావో జెడాంగ్ ఈ ఉద్యమానికి సైద్ధాంతిక ప్రేరణను అందించాడు. భారతీయ రైతులు, దిగువ తరగతి గిరిజనులతో కలిసి బలవంతంగా ఉన్నత వర్గా ల ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఆయన వా దించారు. మజుందార్ రచనలద్వారా వ్యా పించిన ఈ భావజాలం పట్ల చాలామంది పట్టణ ప్రముఖులూ ఆకర్షితులయ్యారు. ఈ రచనలు మావో, కార్ల్ మార్క్స్, వ్లాదిమిర్ లెనిన్ వంటి కమ్యూనిస్ట్ నాయకులు, సిద్ధాంతకర్తల అభిప్రాయాల నుంచి రాయబడ్డాయి. ఉద్యమం ప్రారంభ సంవత్సరాల్లో, ఒక ఉద్యమకారుడి నియామకం ముఖ్య లక్షణాలు నిస్వార్థత, స్వీయ త్యాగం చేసే సామర్థ్యం అని చారు మజుందార్ నమ్మాడు. అటువంటి నిర్దిష్ట వ్యక్తిత్వాన్ని ఉత్పత్తి చేయడానికి, సంస్థ విద్యార్థులు, యువతను అధికంగా నియమించుకుంది.ఈ కొత్త తిరుగుబాటు దారులలో విధేయ త, విప్లవాత్మక వ్యక్తిత్వాన్ని పెంపొందించడంతోపాటు నక్సలైట్లు ఇతర కారణాల వల్ల కూడా యువతను ఎంచుకున్నారు. వీ రు ఎక్కువగా విద్యార్థులు, విద్యావంతులైన యువతను చేర్చడం అవసరం. ఎం దుకంటే వారు మావో జెడాంగ్ కమ్యూనిస్ట్ బోధనలను వ్యాప్తి చేయడంలో పా ల్గొంటారు. వారి స్థావరాన్ని విస్తరించడానికి, ఉద్యమం ఈ విద్యార్థులపై ఆధా రప డింది.కమ్యూనిస్ట్ తత్వాన్ని చదువురాని గ్రామీణ, శ్రామిక వర్గాలకు కూడా వ్యాప్తి చేయడానికి దీనిని ఉద్దేశించారు. రైతులు, శ్రామిక వర్గాలతో తమను తాము ఏకీకృతం చేసుకోగల యువతను నియమిం చుకోవడం అవసరమని, ఈ దిగువ తరగతి వర్గాల మాదిరిగానే జీవించడం, పనిచేయడం ద్వారా ఈ నియామకాలు గ్రామాలకు, పట్టణ కేంద్రాలకు కమ్యూనిస్ట్ బోధనలను తీసుకెళ్లగలవని మజుందార్ విశ్వసించాడు. క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘటన్ అనేది 1986లో పార్టీ లోపల, పార్టీ రక్షించడానికి లక్ష్యంగా పెట్టుకున్న గిరిజన గ్రామాలలో మహిళలపై తీవ్ర అసమానతను అంగీకరించిన ఫలితంగా ఏర్పడిన అనుబంధ స్త్రీవాద సంస్థ. వారు రైతుల హక్కులతోపాటు బలవంతపు వివాహం, ద్విభార్యత్వం, హింస అనే గిరిజన సంప్రదాయానికి వ్యతిరేకంగా ప్రచారం చేశారు.అయితే, 2004లో అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి, అప్పటి హోం మం త్రి జానారెడ్డి ద్వారా మావోయిస్టులను శాంతిచర్చలకు ఆహ్వానించగా, అంగీకరించిన కొన్ని గ్రూపులు హైదరాబాద్‌లోనే మంజీరా అతిథి గృహంలో బసచేసి ప్రభుత్వంతో సుమారు మూడుఊ నాలుగు రో జులు చర్చలు జరిపారు. అదే మావోయిస్టులు చేసిన చారిత్రిక తప్పిదమని అంటా రు కొందరు పరిశీలకులు. ఆ సమయం లో వారిని కలిసేందుకు వచ్చిన బంధువు లు, సానుభూతిపరుల వివరాలను ప్రభుత్వం సేకరించి అణచి వేసిందని అంటారు. 2011లో చైనా ప్రభుత్వం ఉద్యమ నాయకులకు ఆశ్రయం కల్పిస్తోందని ఆరోపణలు ఉన్నాయి. పాకిస్థాన్ ఐఎస్ఐ కూ డా ఆర్థిక సహాయం అందిస్తోందని భార త పోలీసులు ప్రకటించారు. సింగపూర్‌లోని నేషనల్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేసిన నిపుణి గుప్త తన పరిశోధన ప్రకారం మావోయిస్టులు తమ ఆయుధాలను వివిధ మార్గాల ద్వారా పొందుతారని, వారు విముక్తి పొందిన మండలాలు, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా వంటి అడవుల ప్రాంతాల నుంచి పన్ను వసూలు ద్వారా తమ నిధులను పొందుతారని తెలుస్తుంది. స్థానిక రాజకీయ నాయకులు కూడా నక్సల్స్‌కు లెవీలు చెల్లిస్తారని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నారు. కొండ ప్రాంతాల కారణంగా, సరిహద్దులు తక్కువగా ఉండటం వల్ల భారతదేశానికి నేపాల్ (బహుశా అక్కడి ఎంసీసీ ప్రభుత్వం కారణంగా), బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి తెచ్చిన ఆయుధాలతోపాటు నక్సల్స్ వద్ద ఉన్న ఆయుధాలలో ఎక్కువ భాగం ప్రభుత్వ ఆయుధ శాలల నుంచి, భద్రతా దళాల నుండి దోచుకోబడుతున్నవే అని పరిశీలకుల అంచనా. కొం తకాలంగా, నక్సల్స్ సాంకేతిక పరిజ్ఞానం పెంచుకుని తమ సొంత ఆయుధ తయారీ కర్మాగారాలను నెలకొల్పి ఆయుధాలు తయారు చేయడం ప్రారంభించారన్న సమాచారమూ ప్రభుత్వం వద్ద వుంది. ఏది ఏమైనా 2026 మార్చి ఆఖరినాటికి దేశంలో మావోయిస్ట్ ఉనికే ఉండకుండా చేసి, నక్సల్ రహిత భారత్‌గా మార్పు చేసేందుకు తమ సంపూర్ణ సామర్థ్యం కలిగిన భద్రతాదళాలు ఆఖరికి వర్షాకాలంలోకూడా సెర్చ్ ఆపరేషన్ నిలపకుండా తుడిచి పెట్టేస్తాయని కేంద్ర హోం శాఖామంత్రి అమిత్ షా పదేపదే ప్రకటించటం గమనార్హం. కేంద్ర ఉక్కు పాదం నుంచి ఇక, వారు తప్పించు కోలేరన్నది తేట తెల్లమవుతోంది.



## సింగయ్య భార్యను బెదిరిస్తారా..

మీడియాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు.నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను మీరు ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తానెప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు తెలుగు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లని తానెప్పుడూ వ్యతిరేకించలేదని క్లారిటీ ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం తమదని వెల్లడించారు. తమ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని చెప్పుకొచ్చారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని స్పష్టం చేశారు. అనర్హులకు పెన్షన్ తీసేస్తే వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు.అలాగే.. మామిడి రైతుల కష్టాలపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. దిగుబడి పెరిగినందుకే మామిడి ధర తగ్గిందని తెలిపారు. రైతులను ఆదుకుంటాం, కేంద్ర ప్రభుత్వ సాయం కూడా తీసుకుంటామని అన్నారు. మామిడి రైతులకు తాము చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. శవ రాజకీయాలు చేసే వారు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని అన్నారు. రైతుల ఇబ్బందులను తాము పరిష్కరిస్తామని.. రైతులకూ తమపై నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. మామిడి రైతుల గురించి.. వ్యవసాయం, హార్టీకల్చర్ గురించి ఏ మాత్రం పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడతారా, మైక్రో సబ్సిడీలిచ్చారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా పనులను తామే చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోనే రూ.3980 కోట్లు ఖర్చు పెడుతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో లాభాలు వస్తాయని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నామని అన్నారు. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని చెప్పుకొచ్చారు. ఏ పంట వేస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని అన్నారు. తమిళనాడులో లేని ఫుడ్ ప్రాసెసింగ్ ఏపీలో ఉందని ఉద్ఘాటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నామని వెల్లడించారు సీఎం చంద్రబాబు.

**వైద్య రికార్డులు డిజిటలైజ్ చేస్తాం..**
ఏపీలోనే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ని కుప్పంలో ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు తెలిపారు. టాటా సంస్థ సహకారంలో వ్యక్తిగత వైద్య రికార్డులను డిజిటలైజ్ చేసేలా డీజీ నెర్వ్ సెంటర్ కార్యకలాపాలు చేపడుతున్నామని తెలిపారు. కుప్పంలోని 13 ప్రాథమిక వైద్యా ఆరోగ్య కేంద్రాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రారంభిస్తామని చెప్పారు. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఏరియా ఆస్పత్రి పీహెచ్సీలు 13, విలేజ్ హెల్త్ సెంటర్లు 92లని అనుసంధానం చేస్తున్నామని వెల్లడించారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండేలా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రారంభించామని పేర్కొన్నారు.సకాలంలో రోగనిర్ధారణ, వైద్య నిపుణుల అపాయింట్‌మెంట్, వ్యక్తిగత కౌన్సెలింగ్ తదితర సేవలను డిజిటల్ నెర్వ్ సెంటర్ అందించనుందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. వర్చువల్ విధానంలోనూ రోగికి వైద్య నిపుణులను అందుబాటులోకి తీసుకువచ్చి చికిత్స అందించే వెసులుబాటును తీసుకువస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలు, ప్రైవేటు ఆస్పత్రులతో అనుసంధానం కూడా నెర్వ్ సెంటర్ ద్వారా చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామని వెల్లడించారు. రోగనిర్ధారణ, ఆరోగ్య సేవలు, స్క్రీనింగ్ టెస్టులు, తదుపరి ఫాలో అప్ ఉండేలా డీజీ నెర్వ్ సెంటర్ సేవలు ఉంటాయని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రజా ఆరోగ్యానికి సంబంధించి అన్ని వివరాలను ఒక్క చోట చేర్చేలా డిజినెర్వ్ సెంటర్ పనిచేస్తుందని వివరించారు. మొదటి దశలో కుప్పం, రెండో దశలో చిత్తూరు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు డిజిటల్ నెర్వ్ సెంటర్ విస్తరిస్తున్నామని చెప్పుకొచ్చారు. మూడో దశలో ఏపీవ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను విస్తరించేలా ప్రణాళిక చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# విద్యాభివృద్ధికి ఐక్లిన్ పరిశ్రమ చేయూత

- సుమారు రూ.46 లక్షల నిధులతో పాఠశాల అభివృద్ధికి శ్రీకారం
- ఐ క్లీన్ పరిశ్రమను అభినందించిన అమరం మోహన్ రెడ్డి



జయభేరి, మేడ్చల్ :

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలందరికి నాణ్యమైన విద్య అందుతుందని ఇంటిగ్రేటెడ్ క్లీన్‌రూమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్(ఐక్లిన్ కంపెనీ) చైర్మన్ గోపి అన్నారు. గురువారం గుండ్లపోచంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం సుమారు రూ.46 లక్షలతో పూర్తి చేసిన పనులను ఐక్లిన్ కంపెనీ ఎండి హుకజిమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ చైర్మన్ కటామనేని గోపి మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నని గుర్తు చేశారు. సమాజానికి తమ వంతుగా సహకరంగా అందించాలనే ఉద్యేశంతో గుండ్లపోచంపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు గత 20 సంవత్సరాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. బీజేపీ నాయకులు అమరం మోహన్ రెడ్డి సూచనతో గుండ్లపోచంపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కొన్ని సదుపాయాలు అవసరం ఉన్నాయని తెలుసుకొని ఐ క్లిన్ కంపెనీ యాజమాన్యంతో చర్చించి సుమారు రూ.46 లక్షల నిధులతో పాఠశాలలో తరగతి గదులు, పాఠశాల ప్రగణంలో వేదిక షేడ్ నిర్మాణం, భోజనశాల, పూర్తి భవనానికి సుందరమైన రంగులు, ఫర్నిచర్ లాంటి సదుపాయాలు కల్పించడం జరిగిందని చైర్మన్ కతమనేని గోపి తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో సోషల్ మీడియా ప్రభావం అందరిపై ఎక్కువగా ఉందని విద్యార్థులు దాన్ని అధిగమిస్తూ సెల్ ఫోన్లకు దూరంగా ఉండి అవసరమైన మేరకు మాత్రమే వాడాలన్నారు. ప్రతి ఒక్కరిలో ఓ ప్రత్యేకత ఉంటుందని కాబట్టి విద్యార్థి దశలోనే ప్రతిభను గుర్తించి లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మంచి నైపుణ్యం కలిగి ఉన్నారని విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితలు సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు గొప్ప పేరు తీసుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటిగ్రేటెడ్ క్లీన్‌రూమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండి హుకజిమ్, వైస్ చైర్మన్ మాధవరావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, హెచ్ఆర్ గోపీచంద్, బిజెపి నాయకులు అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్, అమరం సరస్వతీ, మున్సిపల్ అధ్యక్షుడు కవేరి శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



### ఐ క్లిన్ పరిశ్రమ చేయూత అభినందనీయం

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉందని ఇంటిగ్రేటెడ్ క్లీన్‌రూమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ గుండ్లపోచంపల్లి ప్రభుత్వ పాఠశాలకు అందిస్తున్న చేయూత అభినందనీయమని బీజేపీ నాయకులు అమరం మోహన్ రెడ్డి అన్నారు. సామాజిక స్పృహతో సమాజానికి సేవ చేయాలనే ఉద్యేశంతో పేద విద్యార్థుల చదువు కోసం అడిగిన వెంటనే అన్ని సహాయ సహకారాలు అందిస్తున్న ఇంటిగ్రేటెడ్ క్లీన్‌రూమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత 20 ఏళ్లుగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని టీచర్ల కొరత ఉన్న క్యాలెంటర్ టీచర్లను సమకూర్చడాం, తరగతి గదులు నిర్మాణం, ఫర్నిచర్ వంటి అనేక సదుపాయాలు కల్పిస్తున్నారని ఈరోజు అడిగిన వెంటనే పాఠశాలకు రాత్రి సమయంలో కాపాలగా ఉండేందుకు వాచ్ మెన్, అదేవిధంగా విద్యార్థులకు శారీరకంగా దృడంగా ఉండి ఆటలలో చురుగ్గా ఉండేందుకు మరో పిటి టీచర్ ఏర్పాటుకు పరిశ్రమ యాజమాన్యం ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు.
పేద విద్యార్థులు మంచి విద్యాను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలనే వారి ఆశయ సాధనకు విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలతో అందరికి ఆదర్శంగా నిలవాలని అమరం మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట

జయభేరి, నరసాపురం:

గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం రుస్తుం బాధ పంచాయతీలో రూ 30 లక్షలతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు అనంతరం నాయకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కనీసం త్రాగునీరు కూడా సక్రమంగా అందించలేకపోయారన్నారు. కూటమి అధికారంలో రాగానే గ్రామాల్లో ఎన్ ఆర్ జి ఎస్ , మండల పరిషత్ , ఆర్థిక సంఘం నిధులతో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు.

## విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ పై అవగాహన

పాల్గొన్న జిల్లా ఎస్పీ

జయభేరి, నరసాపురం:

విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ పైన అవగాహన కల్పించేందుకు ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ నయీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా ఉండాలని అనుకోరారు. విద్యా దశలోనే అనేక అలవాట్లు మనలోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ రోజుల్లో యాంటీ డ్రగ్స్ కు అలవాటు పడకూడదని ఆయన కోరారు. కాలేజీ మేనేజ్మెంట్ సభ్యులు శ్రీహరి మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ అనేక రూపంలో విద్యార్థులను చెడుబాట పట్టకుండా ఎవర్నెస్ క్యాంపులు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ భీమారావు, నర్సాపురం డి.ఎస్.పి శ్రీ వేద ,కళాశాల ప్రిన్సిపాల్ ,వైస్ ప్రిన్సిపాల్ ,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సీఎం ఇంటిముందు యోగా టీచర్ల నిరసన

జయభేరి, తాడేపల్లి:

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇంటి వద్ద అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఆయన నివాసం ముందు యోగ టీచర్లు ఆందోళనకు దిగారు. చంద్రబాబు తనయుడు, విద్యా శాఖ మంత్రి అయిన నారా లోకేష్ తక్షణమే తమ సమస్యలు పరిష్కారించాలంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో యోగాసనాలతో తమ నిరసనలు తెలియజేశారు. అయితే..సీఎం కరకట్ట నివాసం వద్ద నిరసనలకు పోలీసులు యోగా టీచర్లకు అనుమతించలేదు. వాళ్లను బలవంతంగా అక్కడి నుంచి తరలిస్తున్నారు. మర్యాదగా వెళ్లిపోవాలంటూ వార్నింగ్‌లు ఇచ్చారు. తమ సమస్యేంటో కూడా వినకుండా పోలీసులు తమను పంపించేస్తున్నారని టీచర్లు వాపోయారు. పాఠశాలల్లో పని చేస్తున్న 1,056 మంది యోగా టీచర్లకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## హరిహర వీరమల్లు ట్రైలర్ కు భారీ స్పందన

జయభేరి, విశాఖపట్నం:

పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు మూవీ ట్రైలర్ లాంచ్ అభిమానులను ఖుషీ చేసింది.భారీ అంచనాల మధ్య మూవీ విడుదలకు సిద్ధమైన సమయంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ట్రైలర్ కు భారీ స్పందన వచ్చింది.విశాఖలో ఓ థియేటర్ లో ట్రైలర్ రిలీజ్ కార్యక్రమం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 50 థియేటర్లలో ఈ ట్రైలర్ను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా థియేటర్ల వద్ద పవర్ స్టార్ ఫ్యాన్స్ భారీగా చేరి సంబరాలు నిర్వహించారు. తమ అభిమాన హీరోను యోధుడి అవతారంలో తెరపై చూసేందుకు ఫ్యాన్స్ పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ ట్రైలర్ ను స్థానిక ఎమ్మెల్యే వంశీ క్రిష్ణ శ్రీనివాస్,పార్టీ నాయకులు సందర్శించారు.

# నేడు ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలి

జయభేరి, తుర్కపల్లి, జూలై 03 :



నేడు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నేడు నిర్వహించే బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఈ సభకు ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున నాయకులు హాజరు కావాలని కోరారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నిదానంతో బావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్న తరుణంలో నేడు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని, రాబోవు స్థానిక సంస్థల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# పెస్టిసైడ్ ఇంజక్షన్ తో మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్టు, రిమాండ్

- పిలిచినప్పుడల్లా రాకపోవడంతో కేసు పెడతానని బెదిరించినందుకే మహిళ హత్య
- కేసు వివరాలు వెల్లడించిన కొండ మల్లేపల్లి సిఐ నవీన్ కుమార్

జయభేరి, కొండమల్లేపల్లి :



పెస్టిసైడ్ ఇంజక్షన్ ఇచ్చి మహిళను దారుణంగా హత్య చేసిన కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించి రిమాండ్ కు తరలిస్తున్నామని కొండమల్లేపల్లి సీఐ నవీన్ కుమార్ వివరాలు వెల్లడించారు. గురువారం కొండమల్లేపల్లి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో మహిళా హత్య కేసు విచారణలో నిందితుడు ఒప్పుకున్న వివరాలు సిఐ నవీన్ కుమార్ వివరించారు. జూన్ 30వ తేదీ రాత్రి పురుగుల మందు తాగి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను హైదరాబాద్ తరలించగా మృతి చెందిన విషయమై మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరిగిందని, ఈ కేసులో అనుమానితుడిగా ఉన్న నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం జూనూతుల గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి మహేష్ గురువారం నాటకీయంగా అదుపులోకి తీసుకొని విచారించగా మిర్యాలగూడకు చెందిన మృతురాలు మంకెన జ్యోతి కు ఆర్ఎంపి మహేష్ కు గతంలో ఉన్న పరిచయం కారణంగా వాట్సాప్ లో చాటింగ్ చేయడం ఫోన్లో మాట్లాడుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో జ్యోతి తను రమ్మని పిలిచినప్పుడు రాకపోవడంతో మహేష్ మీద కేసు పెడతానని జైలు పంపిస్తానని పలుమార్లు బెదిరింపులకు పాల్పడడంతో భయాందోళనకు గురైన నిందితుడు మహేష్ గత ఏడు సంవత్సరాల క్రితం బతుకుతెరువు కోసం జూనూతులకు వచ్చి ఆర్ఎంపీగా జీవనం సాగిస్తున్న మహేష్ జ్యోతి బెదిరించినట్లు కేసుల పాలవుతానేమోనని జైలుకు వెళ్తానేమోనని భయంతో ఎలాగైనా జ్యోతిని హతమార్చాలని పన్నాగం పన్నినట్లు పేర్కొన్నారు. జూన్ 30వ తేదీన తన వద్దకు వచ్చిన మృతురాలిని నీవు బలహీనంగా ఉన్నావని, కొన్ని టాబ్లెట్లు వేసుకునేలా చేసి, అనంతరం తనకు అనుభవం ఉన్న వృత్తిలో భాగంగా 15 రోజుల క్రితమే కొనుగోలు చేసిన పెస్టిసైడ్ (గడ్డిమందు) ఇంజక్షన్ ను బలవంతంగా ఎక్కించి జ్యోతిని తన నుండి నుండి తప్పించుకోవాలనుకున్నాడు. దీంతో అపస్మారక స్థితిలో ఉన్న జ్యోతి చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని వివరించారు.

## క్రిష్ ఇన్ రెస్టారెంట్ లో అగ్ని ప్రమాదం



జయభేరి, హైదరాబాద్:

షార్ట్ సర్క్యూట్ తో ఎస్సార్ నగర్ క్రిష్ ఇన్ రెస్టారెంట్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సార్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి కూతవేట దూరంలోని ఐదు అంతస్తుల భవనంలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. హోటల్ సిబ్బంది సమాచారం మేరకు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఐదు అంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఈ ఘటన చోటు చేసుకోవడంతో పై అంతస్తులో ఉన్న వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది పై అంతస్తులకు మంటలు వ్యాపించకుండా ఆర్పి వేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. భయాందోళనకు గురి అయిన వారిని ఫైర్ సిబ్బంది సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదని అధికారులు తెలిపారు..




## విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

జయభేరి, తుర్కపల్లి, జూలై 03 :

ఈనెల 5న యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5 వ తేదీన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామివారి గిరి ప్రదక్షణలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి గిరి ప్రదక్షణలో పాల్గొంటారని అన్నారు. అనంతరం నిర్వహిస్తున్న నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ఆలేరు నియోజకవర్గంలోని నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు.,ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్,,భాస్కర్ నాయక్,, పుట్ట సాయి,,బిచ్చి నాయక్,,వంకరి రమేష్,,యాదగిరి,,నర్సింలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

- కమిషనర్ కు పిర్యాదు చేసిన సముద్రాల కృష్ణగౌడ్



జయభేరి, మేడ్చల్ :

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిదిలోని కండ్లకోయలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను అడ్డుకోవాలని బిజెపి నాయకుడు సముద్రాల కృష్ణగౌడ్ గురువారం మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ కు పిర్యాదు చేశారు. జాతీయ రహదారిపై ఉన్న శుభమ్ హోటల్ పై ఎటువంటి అనుమతులు లేకుండా షెడ్ నిర్మిస్తున్నారని ఈ నిర్మాణం వల్ల వర్షాకాలంలో భారీ వర్షాల కారణంగా ప్రయాణికులపై పడే అవకాశం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతులు లేకుండా చేపట్టిన షెడ్ ను తొలగించి నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## నాచారం దేవస్థానం డైరెక్టర్ గా జగ్గయ్యగారి శేఖర్ ఎన్నిక

- ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం




జయభేరి, గజ్వేల్, జూలై 3 :

గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, నాచారం దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా గురువారం వారిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ, జగ్గయ్యగారి శేఖర్ సేవలు అభినందనీయం అని, వ్యాపార రాజకీయ రంగంలో రాణించి కాంగ్రెస్ పార్టీలో అంచెలంచలుగా ఎదిగి నాచారం దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందని, ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేయాలని వారికి సూచించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా భాజపా పార్టీ

- సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న మెదక్ ఎంపీ



జయభేరి, గజ్వేల్, జూలై 03 :

కార్యకర్తలకు అండగా భాజపా పార్టీ ఉంటుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఈ సందర్భంగా వారు వర్గల్ మండలం మైలారం గ్రామ బీజేపీ నాయకుడు ఎర్రవాడ ప్రవీణ్ కుమారుడికి నిమోనియా ఉండటం వల్ల ఆసుపత్రిలో చేరారు.ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించమని సిబ్బందికి రఘునందన్ రావు సూచించారు. సిఎంఆర్ఎఫ్ కోసం స్వయంగా రఘునందన్ రావు అన్నీ తానే అయ్యి ప్రత్యేక చొరవ తీసుకొని రూ. 3,50,000/చెక్కును గురువారం బాధితుడికి అందజేశారు. కార్యకర్తలకు ఎక్కడ కష్టం ఉన్న ముందు ఉండే జననేతగా నిలిచిన రఘునందన్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఇర్రి బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు నర్ర రవి తదితరులు పాల్గొన్నారు.



## చెరువులను తలపిస్తున్న ప్రధాన రహదారులు

- భారీ వర్షాలకు గ్రామాల్లో కానరాని ప్రభుత్వ అధికారులు

**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పి బోనంగి పంచాయతీ శివారు వి ఎల్ ఎన్ పురం గ్రామంలో జాజులవానిపాలెం నుండి కలపాక వెళ్ళు ప్రధాన రహదారిలో కురుస్తున్న భారీ వర్షాలకు నీరు నిలువ ఉండిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. కొత్తగా నిర్మించిన కాలువ లోకి నీరు వెళ్లే రంధ్రాలు పెట్టకపోవడంతో నీరు రోడ్డుపై నిలువు ఉండిపోతుంది. దీనిపై ప్రభుత్వ అధికారులదృష్టికి తీసుకెళ్లిన చర్యలు తీసుకోవడం లేదు అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో గ్రామంలో ప్రభుత్వాధికారులు అందుబాటులో లేరని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఈ సమస్యపై గ్రామ సెక్రెటరీ ఫిర్యాదు చేయడానికి పలుమార్లు పంచాయతీ ఆఫీస్ కి వెళ్ళగా గ్రామ కార్యదర్శి లేకపోవడంతో ప్రజలు వెన తిరుగుతున్నారు. దీనిపై వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## కల్తీ మద్యం తయారీ వ్యాపారంపై నిగ్గు తెలని నిజాలు

- కల్తీ మద్యం బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నట్టు ఆరోపణలు
- దాడులలో స్వాధీనం చేసుకొన్నా కల్తీ మద్యం వివరాలు తెలపడానికి నిరాకరించిన అధికారులు



**జయభేరి, పరవాడ :**

పరవాడ మండల కేంద్రంలోని కొత్త కాలనీలో పక్కా సమాచారంతో అక్రమ మద్యం తయారు చేస్తున్న రెండు ఇళ్లపై ఎక్స్చేంజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అధికారులు బుధవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ మద్యం తయారికి వినియోగిస్తున్న యంత్రాలను,కల్తీ మద్యంను కనుగొన్నారు.స్పిరిట్ కలిపి నాసిరకం మద్యాన్ని తయారుచేసి సీసాలో పోసి అక్రమంగా బెల్టు దుకాణాలకు సరఫరా చేసి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అమలాపురంలో జరిపిన దాడుల్లో కొంతమంది పట్టుబడిన సంఘటన వెలుగు చూడడంతో వారు ఇచ్చిన పక్కా సమాచారంతో పరవాడలో సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో పరవాడ కేంద్రంగా కల్తీ మద్యం తయారీ, విక్రయాలు ఎంతో కాలం నుంచి జరుపుతున్నట్టు గుర్తుంచారు . ఈ మద్యాన్ని ఎక్కడెక్కడ తయారు చేస్తున్నారు,కల్తీ మద్యానికి అవసరమైన స్పిరిట్ ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారు అన్న విషయాలు అధికారులు తెలియపరచలేదు. మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న వాటిని నడుపుతున్న వ్యక్తులే కల్తీ మద్యం తయారీ, విక్రయాలకు పాల్పడుతున్నట్లు గ్రామంలో ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.కల్తీ మద్యం తయారీలో సంబంధం ఉన్న పెద్దలు పేర్లు బయటకి రాకుండా ఎక్స్చేంజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు చాలా జాగ్రత్త వహించారు.ప్రాథమిక దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని అధికారులు తెలిపారు.

## ప్లాస్టిక్ పై సమరం

- వేషధారణతో పట్టణంలో ర్యాలీ అవగాహన
- ఒక మార్పు - అభివృద్ధికి మలుపు
- ప్లాస్టిక్ వాడకం నిషేధిద్దాం స్వచ్ఛ దేవరకొండ గా మారుద్దాం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మునిసిపాలిటీ పరిధిలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కవర్స్ నిషేధించాలని కోరుతూ గురువారం దేవరకొండ పురపాలక కార్యాలయం నుండి పట్టణ పురవీధుల గుండా ప్లాస్టిక్ నిషేధించాలని కోరుతూ వేషధారణతో ఉన్న వ్యక్తి తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వై సుదర్శన్ మాట్లాడుతూ స్వచ్ఛ స్వచ్ఛ పురపాలక ధ్యేయంగా దశలవారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు వార్డ్ ఆఫీసర్స్ ఆర్పీలతో కలిసి ప్లాస్టిక్ వద్దు జ్యూట్ బ్యాగు లే ముద్దు అంటూ నినాదాలు చేస్తూ మీనాక్షి సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై .సుదర్శన్, శానిటరీ ఇన్స్పెక్టర్ సురగి శంకర్, ఎనీర్వాల్మెంట్ ఆఫీసర్ శక్రు నాయక్, మునిసిపల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షీ నాటరాజన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన జూలూరి ధనలక్ష్మి



**జయభేరి, దేవరకొండ :**

హైద్రాబాద్ తాజ్ క్రిష్ణ హోటల్ లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే వచ్చిన సందర్భంగా CWC మెంబర్ వంశీ చందర్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నాటరాజన్ ఆధ్వర్యంలో ఖర్గే ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు జూలూరి ధనలక్ష్మి బాల్ నారాయణ.

# గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం

**జయభేరి, తుర్కపల్లి, జూలై 03 :**



గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం సుక్య తండాలో,బబ్లు నాయక్ తండాలో ,ధర్మారం , ములకలపల్లి గ్రామాల్లో అంగన్వాడి భవనాలకు . బిలియా నాయక్ తండాలో ఎస్టి కమ్యూనిటీ భవనం, మల్కాపూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవనం, వాటర్ ఫిల్టర్ను ప్రారంభించారు. దత్తాయపల్లిలో గౌడ కమ్యూనిటీ భవనం, గుజ్జవానికుంట తండాలో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలను సందర్శించారు. ధర్మారం నుండి బిలియా నాయక్ తండకు వేస్తున్న బీటీ రోడ్డును పరిశీలించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు . అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా 6 గ్యారంటీలను విడుదలగా అమలు చేస్తున్నామని అన్నారు. మొదటి విడతలో ఆలేరు నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసినట్లు, వాసాలమర్రి గ్రామంలో అదనంగా 130 ఇండ్లను మంజూరు చేసినట్టు తెలిపారు. సైదాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మొదటిగా పూర్తి చేసుకున్న బాల మల్లయ్య గృహప్రవేశానికి మంత్రి తో కలిసి ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో మొదటిగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకొని గృహప్రవేశం చేసే వారికి యాటతోపాటు కుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలను అందజేసినట్టు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మొదటగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న వారి గృహప్రవేశానికి వెళ్లి యాటను, పట్టు వస్త్రాలను దంపతులకు అందజేస్తానని అన్నారు. ఇతరులు గృహప్రవేశానికి పిలిస్తే దంపతులకు పట్టు వస్త్రాలను సొంతంగా అందజేస్తానని అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు.

10 ఏళ్ల పాలనలో గత ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇండ్లు, ఒక్క రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. విద్యా, వైద్యం కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. పేదలు చదువుకోవడానికి రెసిడెన్షియల్, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యార్థులకు హాస్టల్లో సన్నబియ్యంతో పాటు మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పంచినా ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఐదేళ్లలో గ్రామంలో ఇల్లు లేని పేదలకు ఇండ్లను అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఇండ్లు అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఒక వైపు సంక్షేమం ఒకవైపు అభివృద్ధి తో నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలపడానికి కృషి చేస్తున్నామని అన్నారు .10 ఏళ్ల పేదోడి కల నెరవేరిందని అన్నారు. రోజు గ్రామము, మండలాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం చూపుతున్నామని అన్నారు. రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆశీర్వదించాలని అన్నారు.

ఒక్కొక్కటిగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పనులు చేసుకుంటూ పోతుంటే ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మరో నెల రోజుల్లో నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు। అర్హులందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందేంతవరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్ ,నాయకులు ధనావత్ భాస్కర్ నాయక్, దేవరుప్పల ఐలయ్య ,దొనికేన వెంకటేష్ యాదవ్, రామగోని వెంకటేష్ గౌడ్, రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్, బొత్త రాములు, వల్లపు రమేష్, సోన్నాయిల రఘు, ఎలగల వెంకటేశ్వర్లు, గద్దమీది నిఖిల్, బోరెడ్డి మహిపాల్ రెడ్డి ,ఎరుకల వెంకటేష్ గౌడ్, భూక్య సంతోష్ నాయక్, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కల్తీ మద్యం సిండికేట్ తయారీదారులపై చర్యలు తీసుకోవాలని రాస్తారోకో

- ఐద్వాజిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం డిమాండ్

**జయభేరి, పరవాడ :**



మండల కేంద్రమైన పరవాడలో వెలుగులోకి వచ్చిన కల్తీ మద్యం తయారీదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బుధవారం సబ్ స్టేషన్ జంక్షన్ లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వాజిల్లా అధ్యక్షురాలు ఈ మాణిక్యం మాట్లాడుతూ పరవాడలో అక్రమంగా కల్తీ మద్యం తయారు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని ఈ అక్రమ కల్తీ మద్యం వలన అనేకమంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ మద్యం తయారు చేస్తున్న సిరిట్, సీసాలు, కప్పులు, సీలు మరికొంత సమగ్రిని స్వాధీనం చేసుకున్నప్పటికీ ఇలాంటి సంఘటనపై కఠినంగా చర్యలు ఉండాలని ఆమె అన్నారు. బెల్ట్ షాపులు అమ్మకాలు జరుపుతున్న వారిపై కఠినంగా చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కల్తీ మద్యం తయారీదారులు వెనక ఉన్న వారిపై కూడా చర్యలు ఉండాలని అన్నారు. బెల్ట్ షాప్ లో అరికట్టాలని మద్యం తయారీదారులపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం సబ్ స్టేషన్ దగ్గర ఉన్న మద్యం షాప్ వద్ద కొద్దిసేపు కల్తీ మద్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కల్తీ మద్యంపై సమగ్ర విచారణ చేయాలని తయారీదారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు తుంపాల అన్నపూర్ణ, ఎం బంగారమ్మ, ఎస్ అలేఖ్య, నాగదేవి, సాయి వెంకటి, కే లక్ష్మి, ఆర్ రాజ్ కుమారి, పోలమ్మ, మంగ, వెంకటలక్ష్మి, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మా కూతురు అనుకునేది మాకు తెలియదు

- కొండా దంపతులు

**జయభేరి, వరంగల్:**

మా కూతురు అనుకునేది నాకు తెలియదని కొండా మురళి దంపతులు అన్నారు. పరకాల ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నట్లు సోషల్ మీడియా అకౌంట్లో అప్డేట్ చేసుకున్న కొండా సుస్మితా వ్యవహారంపై కొండా దంపతులు స్పందించారు. ఎవరి ఆలోచనలు వాళ్లకు ఉంటాయి.. ఒక్కొక్కరి ఆలోచన ఒక్కోలా ఉంటుంది. మా కూతురు తొందర పడి అన్నదో.. ఆలోచించి అన్నదో నాకు తెలియదని కొండా మురళి అన్నారు. కొండా మురళీ, సురేఖ దంపతులకు వారసురాలు నా కూతురు. తన భవిష్యత్తు ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించే అవకాశం తనకి ఉంది.తన ఆలోచనను మేము కాదనలేం. పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూస్తాం. కోరిక ఉండటంలో ఎలాంటి తప్పు లేదని మంత్రి కొండా సురేఖ అన్నారు.

## లేబర్ కోడ్ రద్దుపై దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి పిలుపు

**జయభేరి, పరవాడ:**




లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జులై 9 న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె కరపత్రాన్ని బుధవారం పరవాడలో సిఐటియు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలు కి అనుకూలంగా మార్పులు చేసే చర్యలు వెనక్కి తీసుకోవాలని బ్రిటిష్కాలం నుంచి కార్మిక పోరాటాల ఫలితిమే కార్మిక చట్టాలు అని గని శెట్టి అన్నారు. ట్రేడ్ యూనియన్ చట్టం 1926 లోను పరిశ్రమల వివాదాల చట్టం 1947 లోను స్టాండింగ్ ఆర్డర్ చట్టం 1946 లోను వేతనాలు చెల్లింపు చట్టం 1936 కనీస వేతనాలు చట్టం, బోనస్ చెల్లింపు చట్టం సమాన పనికి సమాన వేతన చట్టం అనేక కార్మిక చట్టాలు పోరాట ద్వారా సాధించుకుంటే సామాజిక భద్రత కోడ్ పేరుతో 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లగా మార్పులు చేసి యాజమాన్యాలకు కార్మికులను కట్టు బానిసలుగా చేసే చర్యలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం పాల్పడడం దుర్మార్గమన్నారు. ఈ చర్యలు వ్యతిరేకంగా కార్మిక వర్గం జులై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని గని శెట్టి పిలుపునిచ్చారు. ఈ సమ్మెను విజయవంతం చేయాలని సమ్మె కరపత్రం విడుదల చేసారు.కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని గని శెట్టి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పైల అప్పారావు, గేదెల అప్పారావు, కే నాయుడు, బి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బిసిల కోసం కవిత ఉద్యమం ఎక్కడ చేసింది ?

- కవితకు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్

**జయభేరి, హైదరాబాద్ జూలై 3:**



ఎమ్మెల్సి కవిత లేఖ రాసింది బిఆర్ఎస్ నేతగానా? జాగృతి నాయకురాలిగానా? అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల కోసం కవిత ఉద్యమం ఎక్కడ చేసింది అని అన్నారు. కవితకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బిసి బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత ఇప్పటిదాకా బిసిల కోసం ఒక్క మాట మాట్లాడిందా? అని రాజకీయ శూన్యంలో ఉన్న కవిత ఉనికి కోసమే మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. పదేండ్లు బిసిలకు మాజీ సిఎం కెసిఆర్ ఏం చేశారు? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు.బిసిల రిజర్వేషన్లు తగ్గించింది కెసిఆర్ కాదా? అని నిలదీశారు. కాంగ్రెస్ లో కోవర్టులున్నారన్న ఎమ్మెల్యే అనిరుధ్ వ్యాఖ్యల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిరుధ్ వ్యాఖ్యల పై తీవ్రంగా పరిగణిస్తున్నామని, పార్టీ నేతలు మాట్లాడేటప్పుడు చూసుకుని మాట్లాడాలని సూచించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా? అని మండిపడ్డారు. క్రమశిక్షణ విషయంలో రాజీపడేది లేదని, బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

## చిత్స్వరూప!

ఆ.వె. ఉపనిషత్తు లందు ఒప్పుగా జ్ఞానము
లభ్య మగుచు నుండ రమ్యముగను
వేద సమ్మతమగు విజ్ఞాన మదియేను
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. దర్శనాలు మాకు దారి చూపుచు నుండు
అదియె ఋషులు మార్గ మవని లోన
దైవ మితరు లందు దర్శించ వలయును
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. మంచి గరువు దొరుక మహిలోన
మోక్షము
పొందవచ్చు జ్ఞాన మంది రాగ
గురువు గొప్ప యగును ధరణి లో నెపుడైన
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

తే.గీ. లోక వ్యవహారములు అన్ని లౌకికమ్ము
శోకముండును కొంతయు సుఖము
నుండు
బ్రతుకు నందున తప్పక బాధలుండు
చేరి కొలుతును నిన్ను నే చిత్స్వరూప!

ఆ.వె. చిత్త శుద్ధిగల్గి చేయగ సాధన
మోక్షమొంద వచ్చు దీక్ష బూని
తపము జేయవలెను తప్పక ప్రతి రోజు
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!



జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. 94400 21734

# ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి

■ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**జయభేరి, కూసుమంచి :**

నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిల తో కలిసి గురువారం కూసుమంచిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యా తండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్దిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు.

కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించామని, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు.

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు. గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు.

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ .... నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.... శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ లోక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సేవాసదనంలో స్థానిక దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ని శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వుండి దేవరకొండను అభివృద్ధి పదములోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇస్సాక్, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గ సభ్యులు జంపాల యాదగిరి, గుమ్మడవల్లి కోటయ్య, మునిని వీరయ్య, అప్పం వీరయ్య, మౌలానా, ప్రభాకర్, లక్షణా చారి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళ



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి జాబ్ మేళను గిరిజన గురుకుల సొసైటీ సెక్రటరీ శ్రీమతి కె.సీతాలక్ష్మి అంగీకారంతో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ ఘనంగా నిర్వహించారు. దీనిలో ముఖ్య అతిథులుగా నల్గొండ రీజినల్ కోఆర్డినేటర్ ఈ. బలరాం హాజరై ఇదొక సదవకాశం, భవిష్యత్తులో పాల్గొనడానికి కూడా విద్యార్థులకు ఒక అనుభవం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ర్ లు శ్రీ సురేష్ మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ నుండి, అక్షయ్, ట్రై కలర్స్ సొల్యూషన్స్ నుండి నవీన్ బ్యాంకు జోన్ నుండి వివిధ బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల పూర్వ విద్యార్థినీలు, నిరుద్యోగ యువత హాజరైనారు. కళాశాలలోని ప్రస్తుత మూడవ సంవత్సరం విద్యార్థినీలకు కూడా అవకాశం కల్పించారు.

## బూత్ స్థాయి అధికారుల కోసం శిక్షణా




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణములో 03 నుండి 09 వరకు బూత్ స్థాయి అధికారుల (BLO) కోసం శిక్షణా నిమిత్తము M.K.R ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు దేవరకొండ మండలమునకు సంబంధించిన Booth Level Officer లతో శిక్షణ కార్యక్రమము నిర్వహించబడినది ఇట్టి శిక్షణ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం, ప్రస్తుత ఎన్నికల వ్యవహారాలలో BLO ల పాత్ర, బాధ్యతలు, తాజా మార్గదర్శకాలను పాటించవలేయునని శిక్షణ ఇవ్వడం జరిగినది, ఇట్టి శిక్షణ కార్యక్రమములో రాజస్వ మండలాధికారి, దేవరకొండ, తహశీల్దార్ దేవరకొండ Trainee Master's , దేవరకొండ మండలమునకు సంబంధించిన Booth Level Officer's తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి అధ్యక్షుడు రామ్ చందర్ రావును శాలువాతో సత్కరించిన... రాగిరి మోహన్ రెడ్డి



**జయభేరి, నాచారం, జులై 3 :**

తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఎన్ రామచంద్ర రావు ను తార్నాక ఆయన నివాసంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. ఏబీవీపీ కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగిన రామచందర్ రావు నిబద్ధత కలిగిన నాయకుడని, అలాంటి నాయకున్ని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు ఆధ్వర్యంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు.




## మేడ్చల్ తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన వి.భూపాల్

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ మండల నూతన తహసీల్దారుగా వి. భూపాల్ గురువారం తన కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన సంగారెడ్డి జిల్లా న్యాలకల్ మండలం తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఆయనను మేడ్చల్ మండల తహసీల్దారుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉంటే మేడ్చల్ తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన వి.భూపాల్ గతంలో బాచుపల్లి, కుత్బుల్లాపూర్, దుండిగల్ తహసీల్దార్ గా విధులు నిర్వహించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో భూపాల్ ను గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ నాయకులు సాకారబోయిన వెంకటేష్ ముదిరాజ్, లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.

## యువజన అధ్యక్షునిగా రెడ్డి కోటేశ్వరరావు ఎన్నిక

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని 16 వార్డుకు చెందిన రెడ్డి కోటేశ్వరరావు ను మున్సిపాలిటీ యువజన విభాగం అధ్యక్షునిగా సామజిక వేత్త BC సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రెడ్డి కోటేశ్వరరావు మాట్లాడుతు నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వార్డులలో యువజన విభాగం కమిటీ నిర్మాణం, బీసీ సమస్యలపై, బీసీలను చైతన్యం చేస్తూ, 42 శాతం రిజర్వేషన్ పై ప్రభుత్వ మొండి వైఖరిని అందరికి వివరిస్తూ BC ల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు.

## గన్నవరం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దొంగల హల్చల్

**జయభేరి, గన్నవరం:**

గన్నవరం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అర్ధరాత్రి దొంగలు పడినట్లు కార్యాలయం సిబ్బంది గుర్తించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం తెరిచే సమయానికి బీరువాలోని డాక్యుమెంట్స్ స్టాంప్స్ చల్లాచెదురుగా పడి ఉండటానికి గమనించిన సిబ్బంది సై అధికారులకు సమాచారమిచ్చారు. , సదరు ఘటనపై గన్నవరం పోలీస్ స్టేషన్లో సబ్ రిజిస్టర్ పిర్యాదు చేసారు. జిల్లా రిజిస్టర్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గన్నవరం పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టారు.

## మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ




**జయభేరి, మేడిపల్లి :**

ముఖ్య సలహాదారులుగా ఎస్. సూర్య నారాయణ రెడ్డి, అధ్యక్షులుగా చిర్ర శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వడ్డెమాను సుందర్, ఉపాధ్యక్షులుగా సైరెడ్డి సాగర్ రెడ్డి, చింత రమేష్, కోశాధికారిగా మరాటి మల్లేష్, కో ఆర్డినేటర్ గా ఆర్ నాగిరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా చిన్నం మధు, ఎన్.అంజన్ కుమార్, డి.దయాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా చిన్నం గణేష్, భూష గణేష్, బి.బాస్కరా చారి, ఎస్.కరుణాకర్ రెడ్డి, మరాటి మత్స్యగిరి, జె.భగీరద్ రెడ్డి, మోతే రఘు తిరుపతి రెడ్డి, జె.నరేందర్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కమిటీ రెండు సంవత్సరాల కాలపరిమితి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు కల్మూరి ఎల్లయ్య, సీనియర్ జర్నలిస్టు వీఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం క్లబ్ పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీపై మహిళా కాంగ్రెస్ హర్షం

**జయభేరి, తుంగతుర్తి :**





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు. డా. రేఖా బోయలపల్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మహిళా పక్షపాత నిర్ణయానికి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ హర్షం వ్యక్తం చేస్తోంది. జూలై 14 నుండి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం కానుంది. ఈ క్రమంలో స్త్రీల పేరుమీదే కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమైన విషయం.

ఇది తక్షణ ప్రయోజనంతో పాటు, మహిళల ఆర్థిక స్వయం సమృద్ధికి దోహదపడే మార్గదర్శక చర్యగా నిలుస్తుంది. ప్రత్యేకంగా తుంగతుర్తి నియోజకవర్గం నుండే ఈ పథకం ప్రారంభం కావడం మరింత గర్వకారణం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి మహిళా కాంగ్రెస్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ విధమైన సూత్రప్రాయ, మహిళల ప్రయోజనాన్ని ముందుంచిన పాలనే ప్రజలకు కావలసిన మార్గం. ఇది కేవలం బియ్యం కార్డు కాదు ఇది స్వయం గౌరవానికి సంకేతం. ఇది రేవంత్ అన్న నాయకత్వంలో ప్రజల పాలనకు నిలువెత్తు నిదర్శనం.

## బర్కత్ పల్లి లో తాగునీటికి కటకట

**జయభేరి, పరిగి:**

పదిహేను రోజులుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని చెప్పినా పంచాయతీ సెక్రటరీ పట్టించుకోవడం లేదంటూ బర్కత్ పల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం బర్కత్ పల్లి గ్రామానికి చెందిన మహిళలు, కొందరు యువకులు పరిగి వికారాబాద్ బర్కత్ పల్లి గేటు వద్ద ఉదయం రోడ్డుపై బైఠాయించారు. అక్కడి నుంచి పరిగి ఎంపీడీవో కార్యాలయం వరకు కాలి బిందెలతో నిరసనగా వచ్చి ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరితే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తాం. కానీ ఒక్క ట్యాంకర్ కు 500 చొప్పున చెల్లించాలని పంచాయతీ సెక్రెటరీ కోరినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే ట్రాక్టర్ కు డీజిల్ కావాలని అడిగినట్లు తెలిపారు.


జయభేరి సినిమా
06
04-07-2025
శుక్రవారం
jayabheridaily.com



## కళ్యాణ్ బాబు వెండితెరపై నిప్పులు చెరగడం ఆనందంగా ఉందంటూ చిరు ట్వీట్

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. 2025 జులై 24న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అవుతుంది. రిలీజ్ డేట్ దగ్గర పడడంతో మేకర్స్ తాజాగా ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. సామ్రాజ్యంలో ప్రజలను హింసిస్తున్న మొఘల్ రాజులను అంతమొందించే యోధుడిగా పవన్ కళ్యాణ్ ఈ చిత్రంలో కనిపించనున్నారు.. ఔరంగజేబు పాత్రలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ నటించారు. సినిమాలో అన్ని పాత్రలు అంచనాలను మించి ఉన్నాయి. ముఖ్యంగా పవన్ లుక్ అదిరిపోయింది. పవన్ చేతి మీద ఉన్న పచ్చబొట్టు వీరమల్లు భక్తిని చాటుతుండడం విశేషం. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం, ఈ దేశ శ్రమ బాద్ షా పాదాల కింద నలిగిపోతున్న సమయం, ఒక వీరుడి కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం' అంటూ పవర్ ఫుల్ వాయిస్‌తో ట్రైలర్ మొదలైంది. ఈ ట్రైలర్ ప్రతి ఒక్కరికి నచ్చేసింది. ముఖ్యంగా ట్రైలర్ చూసిన వెంటనే మెగాస్టార్ చిరంజీవి తన తమ్ముడి మీద ప్రశంసల జల్లు కురిపించారు. వాట్ యాన్ ఎలక్ట్రిఫైయింగ్ ట్రైలర్ అంటూ సోషల్ మీడియాలో స్పందించిన చిరు, ఈ పోస్ట్‌తో అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు చేశారు.దాదాపు రెండు సంవత్సరాల విరామం తర్వాత కల్యాణ్ బాబు వెండితెరపై మళ్లీ అగ్నికణాలు చిమ్మడం చూసి ఎంతో ఆనందంగా ఉంది. ఈ ట్రైలర్‌లో కళ్యాణ్ ఎనర్జీ, విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి అని పేర్కొన్నారు. నిర్మాత ఏఎం రత్నం, దర్శకుడు జ్యోతికృష్ణ, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, నటీనటులు బాబీ డియోల్, నిధి అగర్వాల్, సత్యరాజ్‌లకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు చిరంజీవి. ఈ సినిమా పవన్ కళ్యాణ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుంది. తెలుగు, తమిళం, హిందీ, మలయాళ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో మాస్ అట్రాక్షన్‌గా నిలవనుంది. 'హరిహర వీరమల్లు' సినిమా జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ అయితే కళ్లల్లో ఒత్తులు వేసుకొని మరీ ఎదురు చూస్తున్నారు.

## దహాగా పాత్రలో అమీర్‌ఖాన్



సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ' నిర్మాణం నుంచే అభిమానుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. లోకేష్ కనకరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అమీర్‌ఖాన్, నాగార్జున వంటి అగ్ర తారలు భాగం కావడంతో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాపై హైప్ క్రియేట్ అయింది. ప్రతినాయకుడు సైమన్ పాత్రలో ఇప్పటికే విడుదల చేసిన నాగార్జున ఫస్ట్‌లుక్ అందరిని ఆకట్టుకుంది.
గురువారం దహాగా అనే పాత్రలో అమీర్‌ఖాన్ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. ఇందులో ఆయన స్టైలిష్ లుక్స్‌తో కనిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్టిల్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్ రవిచందర్, రచనదర్శకత్వం: లోకేష్ కనకరాజ్, తెలుగు రిలీజ్: ఏషియన్ మల్టీప్లెక్సెస్.



## సినిమాలు లేవు కానీ..

అను ఇమ్మాన్యుయేల్ గుర్తుందా.? తెలుగులో ఈ బ్యూటీ చేసింది కొన్ని సినిమాలే అయినా తన అందంతో కట్టిపడేసింది. , ఈ బ్యూటీ తెలుగు, తమిళం, మలయాళ చిత్రాలలో నటిస్తుంది. ఆమె 1997 మార్చి 28న అమెరికాలో జన్మించింది. టెక్సాస్‌లోని డల్లాస్‌లో పెరిగింది. అను తండ్రి తంకచన్ ఇమ్మాన్యుయేల్, ఒక ప్రముఖ మలయాళ చిత్ర నిర్మాత. చిన్నతనంలోనే నటనపై ఆసక్తి పెంచుకున్న అను, తన సినీ ప్రస్థానాన్ని బాలనటిగా మొదలుపెట్టింది. అను తొలిసారిగా 2011లో "స్వప్న సంచారి" అనే మలయాళ చిత్రంలో బాలనటిగా కనిపించింది. ఆ తర్వాత, 2016లో "యాక్షన్ హీరో బిజు" అనే మలయాళ చిత్రంతో కథానాయికగా అడుగుపెట్టింది. అదే సంవత్సరంలో తెలుగులో "మజ్ను" చిత్రంలో నాని సరసన నటించి, తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ చిత్రంలో ఆమె నటనప్రేక్షకులను మెప్పించింది. తర్వాత ఆమె పవన్ కళ్యాణ్‌తో "అజ్ఞాతవాసి", అల్లు అర్జున్‌తో "నా పేరు సూర్య" వంటి తెలుగు చిత్రాలలో నటించింది, అయితే ఈ చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదు. దాంతో తమిళ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకుంది. తమిళంలో "తుప్పరివాలన్" (2017)తో అరంగేట్రం చేసిన ఈబ్యూటీ, "నమ్మ వీట్టు పిళ్లై" (2019) చిత్రంతో కమర్షియల్ విజయం సాధించింది. ప్రస్తుతం అను చేతిలో పెద్దగా చెప్పుకోదగ్గ సినిమాలు లేవు. దాంతో సోషల్ మీడియాలోనే ఎక్కువ సమయం గడుపుతుంది ఈ చిన్నది. తాజాగా అను ఇమ్మాన్యుయేల్ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



## ఆ హీరో ఫ్యామిలితో కలిసుంటా..

స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తూనే.. లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లోనూ నటించి మెప్పిస్తుంది. ప్రస్తుతం కీర్తిసురేష్ ఉప్పు కప్పురంబు అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాలో సుహాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా డైరెక్ట్ గా ఓటీటీలో విడుదలకానుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ లో ఈ సినిమా విడుదలకానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో కీర్తిసురేష్ చురుగ్గా పాల్గొంటుంది. ఈ క్రమంలోనే తాజాగా సుమతో జరిగిన ఇంటర్వ్యూలో కీర్తిసురేష్ ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఒకవేళ మళ్లీ లాక్ డౌన్ పడితే ఏ హీరోతో ఉండటానికి ఇష్టపడతారు అంటూ సుమ అడిగిన ప్రశ్నకు.. కీర్తిసురేష్ ఆలోచించకుండా నాని పేరు చెప్పింది. నాని, ఆయన సతీమణి అంజు అలాగే నాని కొడుకు అర్జున్ తో కలిసి ఉండటానికి ఇష్టపడతాని అని తెలిపింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. కీర్తిసురేష్ నాని కలిసి నేను లోకల్, దసరా సినిమాల్లో నటించారు. ఈ ఇద్దరూ మంచి ఫ్రెండ్స్..

## ఆంధీ వస్తున్నది..



పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా రూపొందిన తొలి పాన్ ఇండియా సినిమా 'హరిహర వీరమల్లు'. ఆయన నటించిన తొలి జానపద చిత్రం కూడా ఇదే కావడం విశేషం. ఇందులో పవన్‌కల్యాణ్ రాబిన్‌హుడ్ తరహా పాత్రను పోషించారు. చరిత్రలో ఉన్న పాత్రలను తీసుకొని జానపద ధోరణిలో తీసిన కాల్పనిక కథాంశమిది. ఈ ప్రతిష్టాత్మక ఫోక్లర్ చిత్రాన్ని కొంతభాగం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించగా, ప్రస్తుత దర్శకుడు ఎ.ఎం.జ్యోతికృష్ణ. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకరరావు భారీబడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 24న విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ని గురువారం అభిమానుల సమక్షంలో హైదరాబాద్‌లో ఘనంగా లాంచ్ చేశారు. ట్రైలర్‌ని మించి సినిమా ఉంటుందని చిత్ర సమర్పకుడు ఏ.ఎం.రత్నం అన్నారు. పవన్‌కల్యాణ్ హృదయాన్ని ప్రతిబింబించేలా సినిమా ఉంటుందని నిర్మాత ఎ.దయాకరరావు పేర్కొన్నారు. దేశం తిరిగి చూసేలా ఈ సినిమా ఉండబోతున్నదని దర్శకుడు జ్యోతి కృష్ణ తెలిపారు. ఇంకా కథానాయిక నిధి అగర్వాల్ కూడా ఈ కార్యక్రమంలో మాట్లాడారు. మూడు నిమిషాల నిడివితో రూపొందిన ఈ ట్రైలర్‌లో ఢిల్లీ సుల్తానుల నుంచి సనాతన ధర్మాన్ని రక్షించేందుకు నడుం బిగించిన యోధుడిగా, మొఘల్ శక్తిని ధిక్కరించిన ధీరుడిగా పవన్‌కల్యాణ్ కనిపించగా, బాబీడియోల్ ఔరంగజేబుగా అత్యంత భయంకరంగా అగుపించారు. కోహినూర్ వజ్రం కోసం పోరాటం.. మొఘలులతో వీరమల్లు తలపడటం వంటి సన్నివేశాలతో ట్రైలర్ ఆసక్తికరంగా ఉంది. ట్రైలర్‌లో 'ఆంధి వచ్చేసింది..' (పెనుగాలి వచ్చేసింది) అనే డైలాగ్ ప్రత్యేక ఆకర్షణ. అలాగే 'అందరూ నేను రావాలని దేవుడ్ని ప్రార్థిస్తారు.. కానీ మీరు మాత్రం నేను రాకూడదని కోరుకుంటున్నారు..' అనే మరో డైలాగ్ కూడా అభిమానుల్ని ఆకట్టుకుంటున్నది. అలాగే యుద్ధ సన్నివేశాలు కూడా భారీగా కనిపిస్తున్నాయి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889**. **RNI No: TGTEL/25/A0314**. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com